ప్రజాశక్తి

బుధవారం 12 నవంబరు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





తుపాను లెక్కలు తేల్చేశారు

- తుది జాబితాలో తగ్గిన నష్టం విస్తీర్ణం
- 31,135 హెక్టార్లలోనే పంట నష్టం
- తొలి జాబితాలో 46,357 హెక్టార్లు
- 15,222 హెక్టార్లు జాబితా నుండి తొలగింపు
- కుదింపుపై రైతుల్లో ఆగ్రహం



ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మొంథా తుపానుతో కృష్ణాజిల్లాలో పంటలకు వాటిల్లిన నష్టంపై అధికారులు తుది నివేదికలను ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కేవలం నేలవాలిన వరి, 33 శాతానికిపైగా నష్టం వాటిల్లిన వరి, ఇతర పంటలను మాత్రమే తుది జాబితాలో పరిగణలోకి తీసుకున్నారు. ప్రాథమిక అంచనాలతో పోలిస్తే తుది జాబితాలో నష్టం అంచనాలు గణనీయంగా తగ్గాయి. 46,357 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లినట్లు ఆ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. అయితే తుది అంచనాల్లో 30,313 హెక్టార్లుగా తేల్చారు. అంటే 15,222 హెక్టార్లను తగ్గించివేశారు. హెక్టారుకు రూ.25 వేల చొప్పున 75 కోట్లా 78 లక్షల 15 వేల రూపాయలు పరిహారంగా అందించాల్సి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు. గాలులకు గింజ పగిలిపోయి తప్ప తాలు వచ్చిన వరి పంటను పరిగణలోకి తీసుకోలేదని, దీంతో తమకు ప్రభుత్వ సాయం అందే పరిస్థితి లేకుండా పోయిందని బాధిత రైతులు అనేక మంది వాపోతున్నారు. నిబంధనలు సడలించి పంట నష్టం జాబితాలను తిరిగి రూపొందించాలని రైతులు కొరుతున్నారు. అలాగే వరితోపాటు వేరుశనగ, పత్తి, చెరకు, కూరగాయలు, బొప్పాయి, పూలతోటలకు హెక్టారుకు రూ.25 వేలు, మినుముకు రూ.15 వేలు, జొన్నకు రూ.8,500, అరటి, కంద, పసుపు పంటలకు రూ.35 వేలు, తమలపాకుకు రూ.75 వేల చొప్పున ప్రభుత్వం పరిహారం అందిస్తుంది. జిల్లాలో మినుము 431 హెక్టార్లకు రూ.64.59 లక్షలు, వేరుశనగ 385 హెక్టార్లకు రూ.9.63 లక్షలు, మొక్కజొన్న 0.39 హెక్టార్లకు రూ.0.06 లక్షలు, పత్తి 0.55 హెక్టార్లకు రూ.0.1 లక్షలు, జొన్న 0.85 హెక్టార్లకు రూ.0.072 లక్షలు, చెరకు 5.01 హెక్టార్లకు రూ.1.25 లక్షల మేర నష్టం వాటిల్లింది. వ్యవసాయ పంటలు మొత్తం 31,135 హెక్టార్లలో దెబ్బతినగా రూ.76 కోట్లా 53 లక్షల 90 వేలు పరిహారంగా చెల్లించాలని అధికారులు నివేదిక అందించారు.

ఉద్యాన పంటలు

అరటి 557.244 హెక్టార్లకు కోటీ 95 లక్షల 3 వేల 540 రూపాయలు, కూరగాయలు 90.929 హెక్టార్లకు రూ.22 లక్షల 73 వేల 225, తమలపాకు 11.311 హెక్టార్లకు రూ.8 లక్షల 48 వేల 325, బొప్పాయి 11.779 హెక్టార్లకు రూ.2 లక్షల 94 వేల 475, పసుపు 6.110 హెక్టార్లకు రూ.2 లక్షల 13 వేల 850, పూలు 0.420 హెక్టార్లకు రూ.10,500 పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి నివేదిక పంపారు. 686.032 హెక్టార్ల ఉద్యాన పంటలకు మొత్తం రూ.2 కోట్లా 34 లక్షల 32 వేల 280 పరిహారం ఇవ్వాలని ప్రతిపాదించారు.

ఎన్యూమరేషన్లో పారదర్శకతలేదు

- తుపాను పంట నష్టాలపై జడ్‌పి సమావేశాల్లో సభ్యుల ఆగ్రహం
- ప్రతి బాధిత రైతుకూ నష్టపరిహారం అందేలా చూడాలని చైర్‌పర్సన్ ఆదేశం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పార్టీలతో సంబంధం లేకుండా మొంథా తుపానుకు నష్టపోయిన ప్రతి రైతుకూ నష్ట పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పలువురు జడ్‌పిటిసిలు కోరారు. పంట నష్టం అంచనాల్లో పారదర్శకత పాటించలేదని, రాజకీయ పార్టీల ఆధారంగా బాధితుల పేర్లు రాశారని విమర్శించారు. మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశపు హాలులో హారిక అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు జరిగాయి. తొలుత రెండు, మూడు, నాలుగు స్థాయి సంఘ సమావేశాలు గ్రామీణాభివద్ధి, వ్యవసాయం, విద్య వైద్యం అంశాలపై సమీక్షించారు. అనంతరం 5, 6 స్థాయి సంఘ సమావేశాలు స్త్రీ సంక్షేమం రక్షణ, సాంఘిక సంక్షేమం, ఒకటి, ఏడు స్థాయి సంఘ సమావేశాలు ప్లానింగ్, ఆర్థికం, పనులు అంశాలపై సమీక్షించాయి. వ్యవసాయ శాఖ పై జరిగిన సమీక్షలో తుపానుకు దెబ్బతిన్న పంటలపై ఎన్యూమరేషన్ పారదర్శకంగా జరగలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో పార్టీలను బట్టి నష్టపరిహారం పేర్లు రాశారని రైతులు ఆరోపిస్తున్నారని, పడిపోయిన పంటకు మాత్రమే కాకుండా నిలబడిన పొలాల్లో సైతం గింజలు రాలిపోయి నష్టం వాటిల్లిందని, కొన్ని పాలు పోసుకోక తప్పలుగా మారాయని వివరించారు. ప్రభుత్వానికి వాస్తవాలను వివరిస్తూ నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని జడ్‌పి చైర్‌పర్సన్, పలువురు జడ్‌పిటిసిలు... వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, రోడ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివద్ధి వంటి సమస్యలను పరిష్కరించాలని చైర్‌పర్సన్ హారిక అధికారులకు సూచించారు. కొత్త పింఛన్ల దరఖాస్తుల పెండింగ్, గ్రామాల్లో పారిశుధ్యం, డ్వాక్రా రుణాలు మంజూరు కాకపోవడం, ఎన్‌టిఆర్ వైద్య సేవలకు డబ్బులు డిమాండ్‌పై చర్చ జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ సిఇఒ డాక్టర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై ఆగ్రహం

- విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ధర్నా
- మీటర్ల బిగింపును అడ్డుకున్న ప్రజలు
- మద్దతు తెలిపిన నేతలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : స్మార్ట్ మీటర్లపై కూటమి ప్రభుత్వం మాట తప్పిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు విమర్శించారు. ప్రజలను వంచించి మీటర్లు బిగిస్తోందన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు లేవని ప్రకటించిన మంత్రి... దొడ్డిదారిన వాటిని బిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యాన విజయవాడ గాంధీహిల్ సమీపంలోని విద్యుత్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో బాబురావుతోపాటు సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి, కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొన్నారు. మరోవైపు దుర్గాపురంలో మోసపూరితంగా మీటర్లు బిగించిన గహాలను బాబురావు, సిపిఎం నేతలు పరిశీలించారు. దీనిపై మధురానగర్ విద్యుత్ కార్యాలయం అధికారులను నిలదీశారు. అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. పాతబస్తీ 50వ డివిజన్ దుర్గాపురం, అయోధ్యనగర్ తదితర ప్రాంతాల్లో బాగున్న మీటర్లను పనిచేయటం లేదని చెప్పి, మోసగించి, ప్రజల కళ్ళుగప్పి అదానీ సిబ్బంది స్మార్ట్ మీటర్లను బిగించడానికి ప్రయత్నించారు. దీంతో అదానీ కంపెనీ సిబ్బందిని స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. సిపిఎం కార్యకర్తలు, నేతలు ప్రజలకు అండగా నిలిచారు. దీంతో అదానీ సిబ్బంది అక్కడి నుండి వెళ్లిపోయారు. పెట్టిన మీటర్లను తొలగింప చేశారు. ఆగ్రహించిన జనం, సిపిఎం కార్యకర్తలు పాతబస్తీలోని గాంధీ హిల్ వద్ద ఉన్న విద్యుత్ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మీటర్లు నిలిపివేయకపోతే అడ్డుకుంటామని నేతలు, కార్యకర్తలు హెచ్చరించారు. మీటర్లు రిపేరు వచ్చినా, స్మార్ట్ మీటర్లు కాకుండా సాధారణ మీటర్లే బిగించాలని నేతలు కోరారు. కొత్త కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించొద్దని, గతంలో ఉన్న సాధారణ మీటర్లే బిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నగర నాయకులు ఇవి.నారాయణ, సూరిబాబు, గాదె ఆదిలక్ష్మి, కొండారెడ్డి, శివ, బాలిరెడ్డి, కృష్ణమూర్తి, వెంకట్రావు పాల్గొన్నారు.



విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నేతలు బాబురావు, సత్యబాబు తదితరులు

అతివేగమే ప్రాణాలు తీసింది..!

- ఎయిర్ బ్యాగ్స్ కూడా కాపాడలేకపోయాయి
- కారు బోల్తాపడి నలుగురు యువకులు దుర్మరణం









ప్రజాశక్తి - ఉయ్యూరు : విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదానికి అతివేగమే కారణమని చెబుతున్నారు. నైట్ రైడింగ్ కోసం వెళ్లిన యువకులు అతివేగంగా కారు నడపడం వల్లనే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కారుకు ఉన్న ఎయిర్ బ్యాగ్స్ కూడా వారిని కాపాడలేకపోయాయి. సుమారు 50 మీటర్ల మేర పల్టీలు కొట్టుకుంటూ జాతీయ రహదారి పక్కనున్న బోదెలో దిగబడి సర్వీసు రోడ్‌లోకి వెళ్లి పడింది. డోర్ లాక్ అవడంతో ఆ యువకులు కారు అద్దాల్లో నుండి చెల్లాచెదురుగా పడిపోయారు. దీంతో నలుగూరు తీవ్రంగా గాయపడ్డారు. ఎయిర్ బ్యాగ్స్ ఉన్నా సంఘటన తీవ్రతకు అవి పగిలిపోయాయి. కారు నుజునుజ్జయింది. అతివేగం నలుగురు యువకుల ప్రాణాలను తీసింది. వీరంతా 19 నుండి 23 ఏళ్లలోపు వారే. కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో నలుగురు యువకులు దుర్మరణం పాలవడం అందరినీ కలిచివేసింది. విజయవాడ మొగల్రాజపురంనకు చెందిన గొరిపర్తి పాపారావు (23), చాట్రగడ్డ రాకేష్ (21), ఈడ ప్రిన్స్ (22) సఫారీ స్ట్రోమ్ కారులో సోమవారం అర్ధరాత్రి విజయవాడ నుండి బయలుదేరారు. మార్గమధ్యంలో రాత్రి 1.45 గంటల సమయంలో దావులూరు టోల్‌గేట్‌ను దాటి కంకిపాడు సమీపంలోని కుందేరు గ్రామం వెళ్లారు. అక్కడ కొణతం చింతయ్యను (19) అనే యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. అనంతరం నెప్పల్లి వద్ద జాతీయ రహదారిపైకి వచ్చి ఉయ్యూరు వైపు బయలుదేరారు. అతివేగంగా వెళుతున్న ఆకారు ఉయ్యూరు మండలం గండిగుంట వద్దకు రాగానే ఒక్కసారిగా బోల్తాపడింది. ఈ ఘటనలో రాకేష్, ప్రిన్స్, చింతయ్య తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మరణించారు. తీవ్ర గాయాలైన పాపారావును విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో మరణించాడు. ముగ్గురు మృతదేహాలను ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పాపారావు మృతదేహానికి విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. చింతయ్య కుందేరులో తల్లిదండ్రులతో కలిసి వ్యవసాయం చేస్తుండగా, పాపారావు విజయవాడలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా, ప్రిన్స్ మెడికల్ కంపెనీలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. పెనమలూరు ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్ ఉయ్యూరు ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలను సందర్శించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉయ్యూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



IN THE COURT OF II ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S. 165/2020

BETWEEN
STATE BANK OF INDIA,
RACPC-1, Vijayawada
Rep by its Chief Manager ....Plaintiff
AND
1. Busa Venkata Reddy son of late Pulla Reddy, employee in SDMS Devastanam 503, Sai Balaram Towers, Y.V.Rao Hospital Road, Labbipet, Vijayawada-10
2. Kesineni Vijaya Kumar son of Mallikharjuna Rao, Superintendent in SDMS Devastanam R/O. B4/47, SDMS employees quarters, Gunadala, Vijayawada-4 ...... Defendants

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 3,37,712/- under the loan account no. 62413750103 and the said suit stands posted to 03-12-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street,
Vijayawada -1.

ప్రకటన
మహారాజశ్రీ గుడివాడ 11వ అదనపు జిల్లా వారి కోర్టులో
CMA No.2/2024

బిట్వీన్ :
మేడేపల్లి ప్రసాదు .... అప్పిలెంటు
మరియు
దగాని లెనిన్‌బాబు తండ్రి : లేట్ ఏసుపాదం, వయస్సు 38 సం॥లు, నివాసం : డోర్ నెం. 6-25, దూళ్ళవానిగూడెం గ్రామం, పెదపారుపూడి మండలం, కృష్ణాజిల్లా .... రెస్పాండెంటు

పై నెంబరు గల అప్పీలులో రెస్పాండెంటు అయిన మీకు కోర్టుద్వారా రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్నిసార్లు అప్పీలు నోటీసులు పంపించినను తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా సమన్లు అమలు పరచుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చినందున యిందుమూలంగా తెలియజేయడమైనది. కావున ది. 28-11-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ తరఫున న్యాయవాది ద్వారా గానీ ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 28-11-2025
గుడివాడ
తేది:11-11-2025

ఇట్లు
మెండెం మధుబాబు,
న్యాయవాది, గుడివాడ.
సెల్ నెం. **9966303346.**

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మల్లాది సందీప్‌కుమార్,** తండ్రి: మల్లాది దుర్గారావు, వయస్సు:24 సం॥, నివాసం : కోడూరు గ్రామం,ఎ.కొండూరు మండలం, యన్.టి.ఆర్ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంట జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి : ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్ ॥డి॥, ఎ.కోండూరు మండలం, కోడూరు గ్రామపంచాయితీ, యిలాకా కోడూరు రెవిన్యూ గ్రామంలో నాకున్నటువంటి ఆర్‌యస్ నెం. 199/26 దాఖలా ప్రతిఫలరహితముగా నీకు సంక్రమింపచేస్తున్న **డాక్యుమెంట్ నెం.2351/2025** య. 0.04సెంట్లకు అయిన 193.6 చ॥గ॥ లకు సరియైన 161.849 చ॥మీ॥ గల ఖాళీ స్థలమునకు హద్దులు:**తూర్పు** : మల్లాది సందీప్‌కుమార్ గారి ఇల్లు,**దక్షిణము** : మల్లాది ప్రభుదాసు గారి ఇల్లు, **పడమర** : రోడ్డు, **ఉత్తరం** : కోట కృష్ణ గారి ఇల్లు.

పలివెల గణేష్‌బాబు,అడ్వకేట్
కొత్తగూడెం, సెల్ :9849246278

దస్తావేజు పోయినది

నా క్లయింటు కుంబ మన్యం తండ్రి: కుంబ దనంజేయుడు, ప్లాట్ నెం:2066, న్యూ రాజేశ్వరిపేట, విజయవాడ -15, వారి సంజాయిషీతో తెలియజేయునది.

నా క్లయింటు ది.21-10-2025వ తేది పుష్పాహొటల్ సెంటర్ నుండి విజయవాడ సివిల్ కోర్టు కు వెళ్ళు రోడ్డులో ప్రయాణించు చుండగ, పుష్పాసెంటర్ సెంటర్ లో జిరాక్సు తీయించు కొను సందర్భం లో దస్తావేజులు పోయినవి, ఎంతవెదకిన దొరకలేదు. సదరు దస్తావేజు నాకు హక్కుగా గల స్థలం సర్వే నెం:75, ఫ్లాట్ నెం:15, చ.గ. 37.45 గల న్యూ రాజ రాజేశ్వరిపేట లోని స్థలం యొక్కస్థిరాస్తికి సంబందించిన దస్తావేజు నెం: 13798/2019 నా వద్ద నుండి జారీవడి పోయినది. దొరికినవారు తెలియ జేయ గలరు.

ఇట్లు:- **కోప్పల సుధీర్ చంద్ర**
న్యాయవాది, మురళినగర్,
కానూరు, విజయవాడ -7,
ఫోన్:8367004231.

IN THE COURT OF IV ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA O.S. 1443/2023

BETWEEN
STATE BANK OF INDIA,
Machavaram Branch, Vijayawada
Rep by its Branch Manager ...Plaintiff
AND
Bethapudi Naga Durgarao, D.No. 30-22-1/7, Near Vijaya Talkies bus stop, Karmika puram, Eluru Road, Vijayawada-2. .....Defendant

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 3,27,651/- under the loan account no. 38141565458 and the said suit stands posted to 21-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street,
Vijayawada -1.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.65/2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman...Disputant
Vs.
Mr.G.Jhansi & Others .... Opponents
4) Arja Sivajee Babu S/o A. Veera Swamy, aged 39 years, working as Second Gr.Teacher, MPP School, Kakivanipalli (V), Pedaprolu (Po), Mopidevi (M), Krishna Dt. Residing D.No.1-408, 1st Ward, Old LIC Road, Krishna dist.
5) Tumma Joseph Arun Kumar Reddy S/o T.David Reddy, aged 36 years, residing D.No.9-76/3A, Bapulapadu, Hunuman Junction, Krishna dt.

Please take notice that the above dispute is filed against Opp. No.4,5 of you and others for recovery of Rs. 14,68,614/- (Rupees Fourteen Lakhs Sixty Eight Thousand Six Hundred Fourteen Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd.,
Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.23/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Mr.M. Venkata Narasaiah & Others ..... Opponents
3. Donta Sambasiva Rao, S/O D. Bojjaiah, Aged About 36 Years, Working as Secondary Grade Teacher, MPUP School, Ravirala (PO), Jaggaiahpet (MD), Krishna Dist, Residing Plot No. 380, Dhanambodu Colony, Jaggaiahpet (PO&MD), Krishna Dist.
4. Mohammed Ismail, S/O Moosa Mohammed, Aged About 48 Years, Working as Delta Lascar O/0 Asst. Engineer, Irrigation Division, Vuyyuru(PO), Krishna Dist, Residing D.No: 8-165, Katur road, Vuyyuru(PO&MD), Krishna Dist.

Please take notice that the above dispute is filed againstOpp. No.3,4 of you and others for recovery of Rs. 8,38,271/-(Rupees Eight Lakhs Thirty Eight Thousand Two Hundred Seventy One Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd.,
Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

నోటీసు
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఇ.ఎ. 595/2024 ఈ.పి. నెం.13/2023 ఇన్ ఓ.యస్.నెం.225/2020

బిట్వీన్ :
Kanneganti Goutham
.....Petitioner / Clamant
And
Yella Sankara Rao (DHR and others
.... Respondents

To,
R4 : Kanneganti Nikhatha, D/o Tagore Babu @ Tagore, Flat No.104, Sri Sai Nava Bharath Towers, D.No. 33-15-6, Kadiyala Vari street, Sitharam Puram, Vijayawada.

పై నెంబరు ఇ.పి.లో **ఇ.ఎ. 595/2024** పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 26-11-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదాతేది : 26-11-2025

కొల్లి శంకరరావు,
క్లెయిమ్ పిటీషనర్ తరఫు అడ్వకేట్,
గుంటూరు. సెల్ : **9951279063**

IN THE COURT OF V ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S. 760/2023

BETWEEN
STATE BANK OF INDIA,
Ajitsinghnagar Branch, Vijayawada,
Rep by its Branch Manager ..... Plaintiff
AND
Jandrasupalli ratnababu son of Moshe, working as Secondary grade Teacher Z.P. High School, Krishnapuram, R/o. D.No. 71-114, NTR street, S.C.Colony Krishnapuram-523 253 ...Defendant

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 12,35,399/- under the loan account no. 39972545441 and the said suit stands posted to 17-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street,
Vijayawada -1.

IN THE COURT OF III ADDL CIVIL JUDGE (JUNIOR DIVISION): VIJAYAWADA
O.S. 1442/2023

BETWEEN
STATE BANK OF INDIA,
Machavaram Branch, Vijayawada, Rep by its Branch Manager ...Plaintiff
AND
Rentapalli Rasmi wife of Krishna, 32-35-10/2, Prathibha Niketan Street, Vijayawada-4 ..... Defendant

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 2,14,643/- under the loan account no. 38329933749 and the said suit stands posted to 20-11-2025 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street,
Vijayawada -1.

మహారాజశ్రీ గౌరవ 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో విజయవాడ
O.S.No.1576/2024

Between:
దొంతా వెంకట రమణ & ఇతరులు ..వాదులు
మరియు
గొండి సిసింద్రీ ...ప్రతివాది
టు: ప్రతివాది:
గొండి సిసింద్రీ, తండ్రి వెంకటరావు, హిందువు, వయస్సు: 31 సం॥లు ప్రైవేటు ఎంప్లాయీ, డోర్ నెం.52-1-1/2రు, ఎన్.హెచ్. -5 రోడ్డు, వెటర్నరీ కాలనీ, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్. జిల్లా.

పై నెంబరు దావాను వాదులు మీపై ప్రొనోటు బాకీ రాబట్టు నిమిత్తం దాఖలు చేసియున్నారు. అయితే సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్నిపర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది.26.11.2025వ తేదీ ఉదయం గం.10-30లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము //
వాయిదా తేది: 26-11-2025

ఇట్లు
కంచర్ల త్రినాథ్ కుమార్, విచారపు శ్రీనివాసరావు
ఎమ్.డి. రుహీ సుల్తానా, పీతా శ్రీకాంత్ వర్మ
గుడికందుల ప్రకాష్, ధర్మపురి రవి
న్యాయవాదులు, అజిత్‌సింగ్‌నగర్,
విజయవాడ-15
సెల్: **99080 15980**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.67/2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ....Disputant
Vs.
Mr.M.Bala Suresh & Others ....Opponents
4) Nathala Lakshmi Narsu S/o N.Surendra Rao, aged 51 years, working Head Constable (C) AP Police HQ. Tech Tower Buildings, Mangalagiri Po & M, Guntur dt. Residing at Sai Tejeswini Nilayam, Hanuman Nagar, Ramavarapadu, Vijayawada.

Please take notice that the above dispute is filed againstOpp.No.4 of you and others for recovery of Rs. 12,44,767/-(Rupees Twelve Lakhs Fourty Four Thousand Seven Hundred Sixty Seven Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd.,
Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

NOTICE

Before the Sole Arbitrator appointed under section 84 of the Multistate credit Co-op Society Act 2002 Shri.A.R.RATHI.

Disputant: Godavari Urban Multistate Credit Co-Op Society Ltd, Nanded M.S.C.S/C.R/818/2013.

VERSUS

Opponents: Pavuluri Venkateshwara rao and Others

Sr. No.	Case No	Name of Opponent	Name and Address of opponent to whom summons has been served	Date	Amount of Claim
1	ARBI /MHP275 /2024	Pavuluri Venkateshwararao, R/o.28-517/1 Vechavari veedhi, Circle peta, Machilipatnam, Krishna Dist:	2. Pavuluri Leelakrishna s/o: Venkateshwara rao R/o.28-517/1, Vechavari veedhi, Circle peta, Machilipatnam, Krishna Dist: 3.Moka Subrahmanya swamy R/0.31-46, Raja ratnapuram, Machilipatnam, Krishna Dist.	22/11/2025	Rs. 59,40,239/-

It is to inform you that Central Government of India under their Notification has empowered State of Maharashtra by Commissioner for Co-operation. I have been appointed as Sole Arbitrator for Godavari Urban Multistate Credit Co-operative Society Ltd., Nanded State of Maharashtra under the powers conferred by notification on dated 24/02/2003. You are directed to appear on 22/11/2025 at 12:00 o'clock in the afternoon and file defence in person or through Advocate before Arbitral Officer Godavari Urban Multistate Credit Co-operative Society Ltd, Nanded, 'Sahakarsurya', 2nd Floor, Opp. MSEB Stores, Purna Road, Taroda Naka, Nanded- 431605.

By virtue of this paper proclamation it is to inform you (opponent) that, on or before above mention date of proceeding the opponent should change their respective address as required. If you do not appear and fail to file your defence on or before the above date, the in claim will be heard and decided ex-parte your absence.

Sd/- ARBITRATOR

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NARASARAOPET/PALNADU DISTRICT.
DISPUTE NO.15/2025

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Narasaraopet Branch, Rep. by its Manager/Foreman ...Disputant
Vs.
Mr.B.Yeswanth & Others ....Opponents
2) Shaik Pulla Saheb S/o S.K.Uddandu Saheb, aged 48 years, working as Second Gr.Teacher MPP School, Venganayakunipalem (po) Peruganchiprolu (M), Krishna dt. Residing d.no.29-61, Nr.MGH School, Nandigama Po & M, Krishna dt.
3) Velpula Sundara Rao S/o V.Kotaiah, aged 53 years, working as School Asst. TOSR ZPH School, Pochampalli Po, Jaggaiahpet (M), Krishna dt. Residing d.No.5-6-4/9, Chitti Nagar, Vijayawada Urban.

Please take notice that the above dispute is filed againstOpp.No.2,3 of you and others for recovery of Rs. 9,17,045/- (Rupees Nine Lakhs Seventeen Thousand Fourty Five Only) and the same is posted on 29-11-2025 for the appearance of you before the hon'ble deputy registrar of chits, narasaraopet at 10-30 AM either in person or through an advocate. If you fail on that day the matter will be heard and decided Ex-Parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)

For Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd.,
Manager/Foreman
D.No. 10-11-11.2nd Floor, Palnadu Road, Beside, Govt. Hospital, Narasaraopet-522601. Palnadu (Dt)

పాల దిగుబడిని పెంచాలి : మండలి



ప్రజాశక్తి-అవనిగడ్డ: పశు వైద్యులు రైతులకు అవగాహన కలిగించి అధిక పాల దిగుబడి ఇచ్చే పాడి గేదెలను ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకునేలా ప్రోత్సహించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. మంగళవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.సిహెచ్.నరసింహారావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణరావు ఆధ్వర్యంలో మొంథా తుఫానులో నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన పశు వైద్యులు, సిబ్బందిని సత్కరించి యోధ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫానులో పశుసంవర్ధక శాఖ యంత్రాంగం సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా నాగాయలంక, మోపిదేవి పెద్ద కమ్మవారిపాలెం, వి. కొత్తపాలెం పశు వైద్య అధికారులు డాక్టర్ సిహెచ్ సాయి మౌనిక, డాక్టర్ ఎం నందకిషోర్, డాక్టర్ పి.ప్రియాంక, డాక్టర్ ఎం. రోహిత్ చంద్ర, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు, జూనియర్ వెటర్నరీ అధికారులు, సిబ్బంది గోపాలమిత్ర మొత్తం 22 మందికి యోధ అవార్డులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎస్కెలు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి-పామర్రు: రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు కావలసిన ముందస్తు చర్యలకు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆర్డిఓ బి.ఎస్ హేలా షారోన్ అన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలోని రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. తుఫానుకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలుపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికాంత్, మండల వ్యవసాయ అధికారి నాగరాణి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాము పాల్గొన్నారు.

వసతి గృహాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారం, మంచినీరుతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో ప్రభుత్వ వసతి గృహాలు సంక్షేమ అధికారులకు, గురుకుల పాఠశాలల డిప్యూటీ వార్డెన్ లకు విద్యార్థుల సంక్షేమం పట్ల శిక్షణ తరగతులు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు మంచినీటినీ పరీక్షించే పరికరాలను ఎలా వాడాలో అందరికీ శిక్షణ ఇచ్చారు. అన్ని వసతి గృహాలు గురుకుల పాఠశాలలకు సరిపడినంతగా పరీక్షల పరికరాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థులకు ఏమైనా అనారోగ్య లక్షణాలు ఉంటే గుర్తించి ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యం సజావుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నీరు కలుషితమైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్యులు, ప్రతివారము ఏఎన్ఎంలు వసతి గహాలను, గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలను అందజేయాలని వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరించుటకు చర్యలు

జిల్లాలోని అనధికార లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుటకు తగిన చర్యలు తీసుకోవాలనీ జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో భూమి క్రమబద్ధీకరణ పథకం అమలుపై ముడా, సిఆర్‌డిబ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూమి క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్)ను మరో మూడు నెలలు పొడిగించిందన్నారు. జిల్లాలో అనధికార లేఅవుట్లను, ఆమోదం పొందని లేఔట్లు ప్లాట్లు కనుబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అందరికీ అవగాహన కలిగించాలన్నారు. మండలాల వారిగా అనధికార లేఅవుట్‌లు, క్రమబద్ధీకరణకు దరఖాస్తులు పెట్టుకున్న వారి వివరాలను సేకరించాలన్నారు.ఇంకా దరఖాస్తులు రావాల్సిన వారి వివరాలు కూడా సేకరించాలన్నారు. ఎంపీడీవోలు, తహసిల్దార్లు, డిప్యూటీ ఎంపీడీవోలు, సబ్ రిజిస్ట్రారులు కలిసికట్టుగా వివరాలు సేకరించాలన్నారు.



ఉద్యోగులకు అభినందన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన 7వ రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడలలో కృష్ణా జిల్లా రెండవ స్థానంలో నిలిచి పతకాలు సాధించినందుకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా రెవెన్యూ సేవల సంఘాన్ని మంగళవారం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులైన సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, జిల్లా కార్యదర్శి శ్యామ్‌నాథ్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి 40 మంది రెవిన్యూ ఉద్యోగులు పాల్గొని క్రికెట్, షార్ట్ పుట్ (మహిళలు) విభాగంలో రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్‌ను వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి సాధించిన పతకాలు, జ్ఞాపికలు, ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ నుండి అందుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కంకిపాడు

ఎపి రైతు సంఘం కంకిపాడు మండల 5వ మహాసభ చలివేంద్రపాలెం గ్రామంలోని రామాలయం కల్యాణ మండపంలో దుర్గారావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివనాగేంద్రం మాట్లాడుతూ తుఫాన్ వల్ల నష్టపడిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, తేమ శాతంతో పని లేకుండా పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని కోరారు. అనంతరం మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా వి శివశంకర్, పి



మాట్లాడుతున్న శివనాగేంద్రం

దుర్గారావు, ఉపాధ్యక్షులుగా కే రామిరెడ్డి, సహాయ కార్యదర్శిగా సిహెచ్ శ్రీహరి, సభ్యులుగా యు ఆంజనేయులు, జి గోవర్ధన్‌రావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి జె రవి, నాయకులు నరేష్ పాల్గొన్నారు.

అయోడిన్ ఉప్పునే వాడాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ప్రజలు తప్పనిసరిగా అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే వాడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ సూచించారు. గ్లోబల్ అయోడిన్ లోప వ్యాధుల నివారణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం డిఎంహెచ్ఒ ఛాంబర్‌లో అయోడిన్ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ప్రజలలో అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధులపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయోడిన్ శరీరంలో థైరాయిడ్ గ్రంధి సక్రమంగా పనిచేయడానికి అత్యవసరమన్నారు. అయోడిన్ లోపం వలన మానసిక వికలాంగత, గోయిటర్ (గళగండం), పిల్లలలో శారీరక, మానసిక వికాసం మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు.

పునరావాస కుటుంబాలకు ప్రభుత్వ సాయం

ప్రజాశక్తి-గూడూరు: తుఫాన్ కారణంగా పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికీ ప్రభుత్వం అందించిన సహాయాన్ని మూడు కుటుంబాలకు చెందిన ఏడుగురికి రూ.7 వేలు డిసి చైర్మన్ పోతన స్వామి మంగళవారం బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎన్ఎ బేగ్, బసంశెట్టి విజయ్, బేతల స్వామి, వీఆర్వో కరీముల్లా, తమ్మన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌కు సాయం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దావాజీగూడెం బాలికల హాస్టల్ విద్యార్థినులకు 15 దోమతెరలు, 3 కూలింగ్ వాటర్ టిన్నులు, 6 ఆల్ అవుట్ మిషన్లు, రీఫిల్లను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మడుపల్లి బాలకృష్ణమూర్తి, అధ్యక్షులు వీసం ప్రసాదరావు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, ఆర్థిక శాస్త్ర పూర్వ అధ్యాపకులు జి.వెంకట్రావు, పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివి.కృష్ణమోహన్, బెంగళూరు ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో పేలుళ్లు దురదృష్టకరం : విక్కుర్తి

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఢిల్లీలో సోమవారం జరిగిన పేలుళ్ల ఘటన దురదృష్టకరమని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేలుళ్ల ఘటనలో మృతిచెందిన సంతాపం తెలిపారు. ఘటనలో గాయాలైన వారు త్వరగా కోలుకోవాలన్నారు.

బాంబు దాడి మృతులకు నివాళి

ప్రజాశక్తి-చల్లపల్లి: దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా చల్లపల్లిలో ప్రజాసంఘాల నేతలు స్థానిక గాంధీజీ స్మృతివనంలో మంగళవారం కొవ్వొత్తులు వెలిగించి మృతులకు నివాళు లర్పించారు. భారతదేశంపై ఉగ్రవాద దాడులకు తెగబడిన ఉగ్రవాద సంస్థలను, నిందితులను కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, విశ్రాంత ఈవోఆర్డి దాసి సీతారామరాజు, కాంగ్రెస్ నేత రిజ్వాన్, పుప్పాల సాంబశివరావు జగ్గారపు బాబురావు, సిద్దాబత్తుల వాసు, కొండేటి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు



అబుల్ కలామ్‌కు నివాళి



ప్రజాశక్తి-మొవ్వ: జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను మంగళవారం వివిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించే ఈ వేడుకలకు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాధవి అధ్యక్షత వహించి ప్రసంగించారు. విద్యా రంగానికి కృషికి గుర్తుగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకునేందుకు మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని వెల్లడించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ ఎం సుందరరావు, హిస్టరీ అధ్యాపకులు కెప్టెన్ ఆర్ వెంకయ్య, అధ్యాపకులు రత్నమేరీ పాల్గొన్నారు. **పామర్రు:** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్-ఘంటసాల కళాపీఠం సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు తరగతికి ఒకరి చొప్పున ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కళాపీఠం అధ్యక్షుడు కాటూరు వెంకట మురళీకృష్ణ, కార్యదర్శి హేమంత్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ ఎ.పూర్ణచంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సెంటర్లో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం ఆజాద్ ఘనతను కొనియాడారు. ఆజాద్ చరిత్రను ఎంఈఓ-2 జి.గోపాలరావు వివరించారు. **మచిలీపట్నం రూరల్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఆర్ దుర్గాప్రసాద్,డా పి గోపి, కే కవిత పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ముస్లిం సమైక్యవేదిక, అబుల్ కలాం ఆజాద్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం రాజుపేట కొత్త మసీదు వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్మారక స్తూపం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** పెనమలూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్‌కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం సహాయ నిధి పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో 21 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 21 మందికి రూ 34,59,941 సహాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల వైద్యానికి భరోసాగా నిలుస్తున్నారని తెలిపారు.

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఈ నెల 14వ తేదీన జరగనున్న ఏపీ ఎన్జీవో దివి యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్‌ను మంగళవారం మచిలీపట్నంలోని ఎన్జీవో ప్రధాన కార్యాలయంలో విడుదల చేసినట్లు ఎలక్షన్ అధికారి శీలం రమేష్ తెలియజేశారు. ఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈస్ట్ కృష్ణ ఎన్జీవో అధ్యక్షులు ఆకూరు శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు బి.రాజేంద్ర కుమార్, దివి యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎఎంసి కార్యాలయం వద్ద సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మంగళవారం ఆందోళన చేశారు. అనంతరం మార్కెటింగ్ యార్డ్ కార్యదర్శి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన నందిగామ మార్కెట్ యార్డులో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద పత్తి కొనుగోలు జరగటం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరకు పత్తిని వ్యాపారస్తులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. తక్షణం మార్కెటింగ్ యార్డులో సిసిఐ పత్తి కొనుగోలు జరిపి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు చనుమోలు సైదులు, రైతు సంఘం నాయకులు గడుపూడి వీరప్రసాద్, కమతం పుల్లారావు, సైదల్లి, సయ్యద్ ఖాసిం, సిఐటియు నాయకులు కే గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం కమిటీ పాలన పొడిగింపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : చిట్టినగర్ శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ స్వీయపరిపాలన మరో ఐదేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కూటమి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఐదేళ్లపాటు స్వీయ పరిపాలన నిర్వహించుకునే అవకాశం కల్పించినందుకు దేవస్థానం కమిటీ తరుపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పాలకమండలి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమకు మరోసారి కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి, ఎంపి కేశినేని శివనాథ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శ్రీ నగరాల దేవస్థానం తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.

విద్యా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అల్ మునీర్ ఫౌండేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ -మునీర్ ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం జాక్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముస్లిం అడ్వకేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్, జమాతే అహిలే హదీస్ నగర అధ్యక్షులు నసీర్ అహ్మద్ ఉమ్రి, జర్నలిస్ట్ షఫీ అహ్మద్, బ్రైట్ హొరైజన్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా మరియు జిలాని తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పేరుతో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి, చేసిన అభివృద్ధిని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. మంగళవారం ఉదయం అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో డివిజన్ కమిటీ నాయకులతో ఎమ్మెల్యే గద్దె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్ళి వివరించాలని కోరారు. స్థానికులతో మాట్లాడే సమయంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను కూడా నమోదు చేసుకుని, వాటిని తన దష్టికి తీసుకురావాలని, వాటి తీవ్రతను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవ కుమార్, ముమ్మనేని ప్రసాద్, గొరిపర్తి నామేశ్వరరావు, రత్నం రమేష్, దాసరి గాబ్రియేల్, రాయి రంగమ్మ, ముని పోలిపల్లి, తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌టిటిపిఎస్ నిర్లక్ష్యం



- కృష్ణా నదిలోకి బూడిద

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: మైలవరం నియోజకవర్గంలో ప్రజలకు అందించే మంచినీళ్ల శుద్ధి చేసే పంపింగ్ స్కీమ్‌లో బూడిద చేరడంతో స్థానిక ప్రజలు అనేక రోగాలు వ్యాధులు బారినపడుతున్నారు. కృష్ణా నదిలో బూడిద కలవడంతో విజయవాడ పరిసర ప్రాంతాలు సైతం కాలుష్యం కానున్నాయి. వాయు కాలుష్యం, భూ కాలుష్యంతో సతమతమవుతున్నా స్థానిక ప్రజలకు విటిపిఎస్ నుండి వచ్చే బూడిద పదేపదే జల కాలుష్యాన్ని బహుమతిగా అందిస్తుంది. విటిపిఎస్ వస్తే తమ జీవితాలు మారుతాయనే తలంపుతో పూర్వీకులు, స్థానికులు స్థలాలు ఇచ్చి విటిపిఎస్ నిర్మాణానికి తమ వంతు కృషి చేశారు. ఫలితంగా విటీపీఎస్ యాజమాన్యం స్థానికులకు బూడిద మిగిల్చింది. విష వాయువులతో అతలాకుతలమవుతున్న స్థానికులకు తాగే నీరు కూడా కలుషితం కావడంతో దిక్కుతోచని పరిస్థితి దాపురించింది. ఇంత జరుగుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలను తీర్చలేకపోవడం శోచనీయం. బూడిద నీటి ప్రవాహంతో కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని పంటలు నాశనం అవుతున్నాయి. బూడిద కాలుష్యంతో మత్స్య సంపద దెబ్బతింటోంది. బూడిద కాలుష్యం ఈ ప్రాంత ప్రజల ప్రాణాలను హరిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు.. విటీపీఎస్‌కు దాసోహం అన్నట్లుగా వ్యవహరించడం స్థానిక ప్రజలను మోసగించడమేనని సిపిఎం మండల కార్యదర్శి ఎం మహేష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ మంచినీటి కాలుష్యంపై స్పందించి శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని డిమాండ్ చేశారు. విటిపిఎస్ నిర్లక్ష్యం కారణంగా వాటర్ పంపు హౌస్‌లోకి నిరంతరం బూడిద నీరు చేరడం అత్యంత దుర్మార్గమనిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వాటర్ పంప్ హౌస్ అధికారులతో విటిపియస్ యాజమాన్యంతో చర్చలు జరిపి పంప్ హౌస్‌లోకి బూడిద నీరు రాకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపియం ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలోకి ఆశాలను అనుమతించాలని వినతి



విజయవాడ : విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఆశాలను అనుమతి ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కమల డిమాండ్ చేశారు. ఈ మేరకు పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ బి ప్రవీణ్ కుమార్‌ను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ.. ఆశ వర్కర్లు తమ విధి నిర్వహణలో భాగంగా హోమ్ డెలివరీలే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా డెలివరీ కేసులను మోటివేషన్ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా అనేక వ్యయ ప్రయాసలు పడుతూ సుదూర ప్రాంతాల నుండి ఆశ వర్కర్లు డెలివరీ కేసులు తీసుకొస్తున్నారని తెలిపారు. కేసులు తీసుకొచ్చిన సందర్భంలో పాత గవర్నమెంట్ హాస్పటల్లో ఆశ వర్కర్లను ఐడి కార్డు లేదనే పేరుతో సెక్యూరిటీ గార్డులు లోపలికి రానివ్వడం లేదని తెలిపారు. డెలివరీ కేసుతోపాటు ఆస్పత్రిలోకి వెళ్లకుండా బయటే నిలబెడుతున్నారన్నారు. యూనిఫామ్‌తో ఉన్న ఆశ వర్కర్లు కేసులు తీసుకొచ్చినప్పుడు లోపలికి అనుమతించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆర్ఎంఓ ప్రవీణ్ కుమార్ స్పందిస్తూ ఆశ వర్కర్లకు ఐడెంటి కార్డులు వచ్చేంత వరకు తప్పకుండా యూనిఫామ్‌తో లోపలికి వచ్చేలా అనుమతిస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి పి.శ్రీలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ జోత్స్న, టి.హవేలీ కుమారి, కె.సుజాత, పి.లక్ష్మి, ఝాన్సీ, కమల తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : జాతీయ విద్యా దినోత్సవం, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాలను విజయవాడలో వాడవాడల ఘనంగా నిర్వహించారు. మంగళవారం పంజా సెంటర్‌లో అంజుమన్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో ముస్లిం ఉర్దూ స్కూల్ విద్యార్థులకు ఖురాన్ పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అంజుమన్ ఏ ఇస్లామియా ప్రెసిడెంట్ రియాజ్ అహ్మద్, అబ్దుల్ జబ్బార్, మకబుల్, షాజహాన్, బాషా, రహమాన్, షాహీ మసీద్ ఇమామ్ ఖదీర్, బాబు ఖాన్, పాల్గొన్నారు.

సంగమేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం దాములూరు కూడలి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. సోమవారం రాత్రి దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పవన్ కళ్యాణ్, ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి ఆలయ ప్రాంగణంలో ఆలయ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గింజుపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు దివి రోజా రాణి, చింతపల్లి శివరామకృష్ణ, పల్లెకంటి సంధ్య, దేవ భక్తుని కమల, నాగులవంచ లక్ష్మి, వడ్డే బోయిన నరసింహారావు, కందుల రాజేశ్వరి, గుడిసె మంగపతులచే ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీరామ రాజగోపాల్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పాల్గొని ఆలయ అభివద్ధిలో భక్తులను భాగస్వామ్య చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదెల వెంకట రామారావు, పాల్గొన్నారు.



మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించొద్దు : వైసిపి

ప్రజాశక్తి-కంచికచర్ల : ప్రభుత్వ వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో మంగళ వారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణతో ప్రభుత్వం కళ్లు తెరిపించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు బండి మల్లికార్జున రావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాలవ వాసు, బిసి సెల్ నాయకులు మార్త శ్రీనివాస్, చింతా రవి, పాటిబండ్ల హరి, బుడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు

కొండారెడ్డి కుమార్తె వివాహనికి పెద్దిరెడ్డి హాజరు

ప్రజాశక్తి- నందిగామ : వైసీపీ సీనియర్ నాయకుడు మంగునూరు కొండారెడ్డి ప్రథమ కుమార్తె జానకి ప్రియ వివాహం సందర్భంగా మంగళవారం కొండారెడ్డి నివాసానికి వైసీపీ రాష్ట్ర నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేసి పెళ్లికూతురును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, జగ్గయ్యపేట వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ప్రజాశక్తి-విజయవాడ : భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు విఎంసిలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముందుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, ఇన్‌చార్జి కమిషనర్ ఎ రవీంద్రరావు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యవస్థ పటిష్టతకు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ పునాదులు వేశారని అన్నారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన యోధుడని అన్నారు. ప్రజలందరికీ జాతీయ విద్యా దినోత్సవ, మైనారిటీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఇన్‌చార్జి కమిషనర్ ఏ. రవీంద్రరావు మాట్లాడుతూ హిందూ-ముస్లిం ఐక్యత, లౌకిక విద్యా విధానానికి బలమైన పునాది వేశారన్నారు.

ఘనంగా దొంగలతోపు ఉత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానంలో కళ్యాణోత్సవాలలో భాగంగా మంగళవారం పెద్ద రామాలయం వీధిలోని పేరూరి వారి ఇంటి వద్ద దొంగల తోపు ఉత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్థానాచార్యులు పిల్లలమర్రి నాగ కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకుల పల్లెకూన కేశవ ప్రసాద్ స్వామివారికి పూజాధికాలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, పేరూరి కుటుంబీకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
బుధవారం 12 నవంబర్ 2025

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: వ్యాపారవేత్తలుగా తయారయ్యేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, వాటిని యువత అందిపుచ్చుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బాపులపాడు మండలం వేలేరు వీరవల్లి గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో 12 కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పనున్న శ్రీ వేద ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్‌కు సిఎం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కృష్ణా విద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకులోనీ అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రతిఒక్క విద్యార్థి చదువు పూర్తయ్యాక ఉద్యోగం సంపాదించడమే కాకుండా ఒక మంచి ఆలోచనతో వ్యాపారవేత్త కూడా కావచ్చున్నారు. గతంలో వ్యాపారం చేయాలంటే చాలా కష్టంగా ఉండేదని నేడు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. పరిశ్రమలు నెలకొల్పడం కోసం పిఎంఈజీపి కింద 40 శాతం రాయితీ, 60 శాతం బ్యాంకు రుణాలు అందిస్తోందన్నారు. పీఎంఎఫ్ఎంఈ, ముద్ర వంటి పలు పథకాల ద్వారా



శ్రీ వేద ఇన్నోవేషన్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్, కొనకళ్ల, రామయ్య, కంపెనీ ప్రతినిధులు తదితరులు

ప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేస్తుందన్నారు. జిల్లాలో చిన్న వ్యాపారస్తులను గుర్తించి వారికి సహకారం అందించేందుకు ప్రణాళిక రూపొందించామని, దీనికి 300 మంది ఎంపిక అయ్యారని వారిలో ఇప్పటికే 70 మందికి రుణ సహాయం అందించే విధంగా అనుసంధానం చేశామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా పరిశ్రమలు పెట్టి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మచిలీపట్నానికి మహర్దశ ఉందని, ఓడరేవు ఆధారిత పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. ఉత్పత్తులను ఎగుమతులు చేసుకోవడానికి ఓడరేవు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్‌రాజా, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సిప్రా ల్యాబ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీ వేద ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత వి.సత్యనారాయణ, కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె రాంజీ, డీఐసీ జీఎం ఆర్.వెంకటరావు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దీవన్, రిజిస్ట్రార్ ఆచార్య ఉష, రెక్టార్ ఆచార్య బసవేశ్వరరావు, డీఐసీ డీడీ నాగేశ్వరరావు, ఎన్ఐసి అధికారులు సెల్వినా, ఫణి కుమార్, తహసిల్దారు మధుసూదన్ పాల్గొన్నారు.



'పద్మశ్రీ'లకు సత్కారం

ప్రజాశక్తి-గుడివాడ

రాష్ట్రంలోని బడుగు వర్గాలకు టిడిపి అన్నివేళలా అండగా ఉంటుందని పద్మశ్రీ అవార్డు గ్రహీతలు దండమూడి సుమతి రామోహనరావు, దాలిపర్తి ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు దేవరపల్లి కోటి ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సురవరపు నాగరాజు, స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరి జగన్‌మోహనరావు, పంద్రాజు సాంబయ్య, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సంఘీయుల నాయకుడు డిఆర్‌కె ప్రసాద్, వికృతి పోతురాజు, గండికోట వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

16న జిల్లా మహాసభను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పెడన: ఈ నెల 16న ఆదివారం గుడివాడలో జరిగే కృష్ణాజిల్లా రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు కోరారు. మండల కమిటీ సమావేశం వరుదు దుర్గారావు అధ్యక్షతన తోటమూల గ్రామంలో మంగళవారం నిర్వహించారు. డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, తుఫానుకు దెబ్బతిన్న సార్వా, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా



వరుదు దుర్గారావు, కో కన్వీనర్ గా వరుదు కరుణాకరరావు, ఏడుగురు సభ్యులతో నూతన కమిటీ ఎన్నికైంది.

టేబుల్ టెన్నిస్ పోటీలకు కెకెఆర్ గౌతమ్ విద్యార్థులు

ప్రజాశక్తి-గుడివాడ: విజయవాడలో ఈ నెల 9వ తేదీన నిర్వహించిన కృష్ణాజిల్లా అండర్-15 టేబుల్ టెన్నిస్ సెలక్షన్స్‌లో గుడివాడకు చెందిన




డా.కెకెఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.ఎల్ తేజశ్రీ, ఎల్.పార్వతిశ్రీ, ఎ.తనిరిక, కె.గీతమ్‌కృష్ణ, వి.యోగిత్, పి.విలోక్‌కృష్ణా, కె.దినీష్‌లు ఈ నెల 17వ తేదీ నుండి జరిగే స్టేట్ టేబుల్ టెన్నిస్‌కి అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ ఎస్‌కె గౌస్‌బాషా, విద్యార్థులను ప్రిన్సిపల్స్ నత్యారామ్, జ్యోతి, ప్రశాంతి అభినందించారు.

ఆలయానికి ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక పాటిమీద గల జగన్నాథపురంలో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి అడుసుమిల్లి వెంకట శ్రీనివాస సుబ్బారావు నాలుగు సీలింగ్ ఫాన్‌లు బహుకరించినట్లు ఇట కందుల వేణుగోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ లింగం శివరాంప్రసాద్ (చిట్టిబాబు), చందు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్లు అడుసుమిల్లి సుబ్రమణ్యం, గొర్రెల పాండురంగారావు పాల్గొన్నారు.



కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. ఏపీ కౌలు రైతు సంఘం చల్లపల్లి మండల రెండో మహాసభ స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో లంకపల్లి సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. రంగారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కౌలు రైతుల పట్ల వివక్ష చూపిస్తున్నాయని విమర్శించారు. యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పంట సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కౌలు రైతు సంఘం పోరాట ఫలితంగానే జేఎంబి గ్రూపులు సాధించామన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభం అవుతున్నా నేటికీ కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల తుఫానకు నష్టపోయిన కౌలు రైతులకు పంట నష్టం అందించాలని కోరారు. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. పాత కౌలు చట్టం రద్దు చేసి కొత్త చట్టం చేయాలన్నారు. సభలో జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, మేడంకి వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, మోపిదేవి కార్యదర్శి మరీదు సురేష్ పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి సౌహాద్ర సందేశాన్ని వినిపించారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లంకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పసుపులేటి నాంచారమ్మ, కార్యదర్శిగా కోలా హరిబాబు, సహాయ కార్యదర్శిగా ముమ్మనేని సాయిబాబు, కోశాధికారిగా మందపాకల గోవిందు, సభ్యులుగా మేడేపల్లి బిక్షం, డొక్కు సోమరాజు, రుద్రపాటి శ్రీహరి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సుధాని పాము ఎన్నికయ్యారు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-చల్లపల్లి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ విభాగంలో వినుకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పి.సుబ్రహ్మణ్యం, కె.శశికళ, పి.ధార్మిళ, ఎ.సంజన, ఎం.వర్ష ఎంపికయ్యారు. ఈ నెల 6వ తేదీన గూడూరు హైస్కూల్ లో జరిగిన సాఫ్ట్ బాల్, బేస్‌బాల్ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికయ్యారు. క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులు సిహెచ్.రామకృష్ణ, కె.గోపికృష్ణలను పలువురు అభినందించారు.



ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక కైకల కళామందిరంలో మెప్మా ఆధ్వర్యంలో 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్‌రావు, పంద్రాజు సాంబశివరావు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-గుడివాడ: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గుడివాడ శాఖలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మూడెడ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919లో స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ హైస్కూల్ డైరెక్టర్ బొప్పన వెంకటవిజయభాస్కర్, సత్యనారాయణ, ఆలమూరి మురళీకృష్ణ పాల్గొన్నారు.



బ్యాంకింగ్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-పామర్రు: విద్యార్థి దశ నుండి ఆధునిక సాంకేతిక పట్ల అవగాహన కలిగి ఉండాలని పామర్రు యూనియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఏఎన్ఎం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బ్యాంకింగ్ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ వ్యవస్థ వినియోగం ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ మోసాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డితో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శామ్యూల్, ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు కాటూరు వెంకట మురళీకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు రూపొందించిన ఎన్ఎంఎంఎస్ పార్ట్-1 పుస్తకాలను యుటిఎఫ్, జనవిజ్ఞానవేదిక, బాలోత్సవ కమిటీల ఆద్వర్యంలో మంగళవారం గన్నవరం బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, గొల్లనపల్లి, దావాజిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కమిటీ అధ్యక్షులు, విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు మాట్లాడుతూ పుస్తకం విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలు ఉత్తీర్ణత సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు.



పత్తికి మద్దతు ధర కల్పించాలి



ప్రజాశక్తి-నందిగామ : ఇటీవల అకాల వర్షాల వల్ల పూర్తిగా దెబ్బ తిన్న పత్తి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8,500 ప్రకటించాలని పలువురు పత్తి రైతులు మంగళవారం తెలిపారు. నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామంలో ముంథా తుపానుకు దెబ్బతిన్న పత్తి పొలాలను రైతులు మీడియాకు చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలకు పత్తి పూర్తిగా నల్లగా మారిందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డుకు పంటను తీసుకెళితే కొనుగోలు చేయకుండా గుంటూరు జిన్నింగ్ మిల్లులకు తీసుకెళ్లాలని చెప్తున్నారని, గుంటూరుకు తీసుకెళ్లితే నాణ్యత లేదంటూ కొనుగోలు చేయకుండా బయ్యర్లు తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తక్షణమే స్పందించి సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అడవిరావులపాడు పత్తి రైతులు గాడిపర్తి శ్రీనివాసరావు, గాడిపర్తి వెంకటేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు, ఆకుల నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తంగిరాల సౌమ్యపై కేసులు కొట్టివేత



ప్రజాశక్తి- నందిగామ : నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యపై గత వైసిపి ప్రభుత్వంలో నమోదైన అక్రమ కేసులను నందిగామ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మంగళవారం కొట్టివేశారు. గత వైసిపి ప్రభుత్వంలో కంచికచర్ల, పేరకలపాడు ప్రాంతాలలో ప్రజా సమస్యలపై, ప్రజా వ్యతిరేక విధానాలపై శాంతియుతంగా నిరసనలు తెలిపినందుకు తంగిరాల సౌమ్యపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆ కేసులకు ఎటువంటి చట్టపరమైన ఆధారాలు లేకపోవడంతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రియాజ్ కేసులను కొట్టివేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "నిజం ఎప్పటికీ గెలుస్తుందని, ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పోరాడతానని తెలిపారు. తప్పుడు కేసులకు వెనక్కి తగ్గేదిలేదని స్పష్టం చేశారు.

ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జయంతిపురం గ్రామంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించబోయే ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఆర్డీవో బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయంతిపురంలో ప్రారంభమవుతున్న ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే కాకుండా, జగ్గయ్యపేట ప్రాంతం పరిశ్రమల హబ్‌గా అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, టిడిపి నేతలు చింతల సీతారామయ్య, వడ్లమూడి రాంబాబు పాల్గొన్నారు.

న్యూ హోప్ ప్రార్థనా మందిరం ప్రతిష్టాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని బండిపాలెం గ్రామంలో న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ. పి.ప్రభుదాస్, రూత్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో న్యూ హెూప్ నూతన ప్రార్థనా మందిర ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని ప్రార్థనా మందిరాన్ని ప్రతిష్ఠించి, విశ్వాసులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలి : సిపిఎం



ప్రజాశక్తి-వీరులపాడు : రైల్వే లైన్, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం కింద భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి డిమాండ్ చేశారు. మంగళవారం వీరులపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అమరావతి రైల్వే లైన్, ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం కోసం వీరులపాడు మండలంలోని 9 గ్రామాల నుండి భూములను తీసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసిందని తెలిపారు. ఎర్రుపాలెం నుండి వీరులపాడు మండలం గూడెమాధవరం, తిమ్మాపురం, చెన్నారావు పాలెం, రంగాపురం, జుజ్జూరు, నరసరావుపాలెం, కంచికచర్ల మండలం గొట్టముక్కల, పరిటాల, కొత్తపేట, దాములూరు పరిధిలో సుమారు రెండు వందల ఎకరాలు సాగు భూములను తీసుకునేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఎర్రుపాలెం నుండి అమరావతి రైల్వే లైన్ కింద 174,584 ఎకరాలు, అవుటర్ రింగ్ రోడ్డు కింద 931,90 ఎకరాలు మొత్తం 1106,484 ఎకరాల భూములను రైతులు కోల్పోతున్నారని తెలిపారు. ఈ భూముల్లో కొందరు రైతులు షెడ్లు, బోర్లు నిర్మించుకొని ఉన్నారని, జామ, మామిడి, సపోటా, నిమ్మ లాంటి పంటలు పండిస్తున్నారని తెలిపారు. వీటన్నిటికీ నష్టపరిహారం ప్రకటించాలని, గ్రామాలలో గ్రామసభలు జరిపి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలతో యువతకు ఉపాధి : ఆర్‌డిఒ



ప్రజాశక్తి-మైలవరం : పరిశ్రమలు స్థాపించటం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా రాష్ట్రంతో పాటు దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని విజయవాడ ఆర్‌డిఒ కావూరి చైతన్య అన్నారు. మండలంలోని చండగూడెం గ్రామంలో మంగళవారం ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.14.50 కోట్ల వ్యయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. చంద్రగూడెంలో మొత్తం 6.21 ఎకరాల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుందని, మొదటి దశలో 2.26 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక సదుపాయాలతో కూడిన ఫ్యాక్టరీ సముదాయ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా మైలవరం ప్రాంతం పారిశ్రామికంగా అభివద్ధి చెందుతుందని తెలిపారు. ముందుగా సిఎం చంద్రబాబు నాయుడు కనిగిరిలో వర్చువల్‌గా ప్రాజెక్టుల శంకుస్థాపన ప్రారంభోత్సవాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా అధికారులు, నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అబ్దుల్ దరియా, ఎంపీడీవో అనురాధ, ఎఎంసి చైర్మన్ నవ్య శ్రీ, సర్పంచ్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కిచెన్ గార్డెన్‌లో ఆర్గానిక్ కూరగాయలు పండించాలని మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు తెలిపారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన పథకాన్ని, కిచెన్ గార్డెన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలో తోటలను పెంచి విద్యార్థులకు మంచి పోషకాలు అందించాలని కోరారు. తర్వాత జగ్గయ్యపేట ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

మండవ జానకి రామయ్యకు నివాళి



ప్రజా-శక్తి జగ్గయ్యపేట: కృష్ణా మిల్క్ యూనియన్ మాజీ చైర్మన్ మండవ జానకి రామయ్య సంతాప సభ మంగళవారం మండలంలోని చిల్లకల్లు చిల్లింగ్ సెంటర్ ప్రాంగణంలోని పాల ఉత్పత్తి దారుల సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా జానకి రామయ్య చిత్ర పటానికి యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 27 వసంతాలకుపైగా చైర్మన్‌గా మండవ జానకి రామయ్య సమర్థవంతంగా పని చేసి రైతులు, సంస్థ ప్రయోజనాలకు పెద్దపీట వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు నెలకుదిటి నాగేశ్వరావు, ఇంజం రామరావు, ట్రస్ట్ సభ్యులు కోకా వెంకటేశ్వరరావు, ఉప్పగండ్ల మాధవరావు, మేనేజర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

ప్రజాశక్తి -వత్సవాయి : వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలోని ఎంపిపి పాఠశాలకు ఆ పాఠశాల విద్యా కమిటీ వైస్ చైర్మన్ బత్తుల గోపి మంగళవారం 4 కుర్చీలు పంపిణీ చేశారు. గోపి కుమారుడు బత్తుల లికేంద్ర పుట్టినరోజు సందర్భంగా పాఠశాలకు కుర్చీలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి భువనేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో తిరువూరు కోర్టు ప్రాంగణంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ జరిగింది. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నల్లగట్ల స్వామిదాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రయివేటకీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు గోగులమూడి కృష్ణారెడ్డి, కోట జమలయ్య, ఏం.రాము, అంకిరెడ్డి అంజన్‌రెడ్డి, వైసీపీ నాయకులు చలమాల సత్యనారాయణ, కాలసాని నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పాలకేంద్రంలో బోనస్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం పంచాయతీలోని రాఘవాపురం గ్రామంలోని పాల కేంద్రంలో మంగళవారం బోనస్‌ను పంపిణీ చేశారు. మొదటి బహుమతి కుప్పిరెడ్డి ప్రసాద్ రెడ్డి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు తిరుమల దేవి, సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, పాలకేంద్ర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు



నందిగామ ఎస్ఐగా మెహనరావు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా బి మోహన్‌రావు మంగళ వారం బాధ్యతలు స్వీక రించారు. మోహనరావు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై నందిగామ స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మెహనరావు మాట్లాడుతూ.. నందిగామలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూస్తామని తెలిపారు.


ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి- నందిగామ మండలంలోని రామిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నందిగామ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్‌విఎస్.ప్రసాదరావు తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఒపి, మందులను పరిశీలించారు. ఎటువంటి నిర్లక్ష్య ధోరణి చూపకుండా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రామిరెడ్డిపల్లి మండల ప్రాదేశిక సభ్యులు, సచివాలయం, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సిఎస్ఐ దేవాలయం వార్షికోత్సవం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం మల్లెలలోని సిఎస్ఐ దేవాలయం 12వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. పాస్టర్ గంట రాకేష్ దేవ్ పర్యవేక్షణలో భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.కొండూరు డీనరి చైర్మన్ గంట రాజేశ్వరరావు, సిఎస్ఐ దేవాలయం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వరికూటి రవికుమార్, వేము అర్జున్, సభ్యులు ఇజ్రాయెల్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్ఎం బండి మృతి



ప్రజాశక్తి-మైలవరం : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బండి రామారావు మంగళవారం మైలవరంలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. మైలవరం నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయులుగా సేవలందించారు. ఎందరినో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, సిపిఎం సీనియర్ నాయకులు వజ్రాల వెంకటరెడ్డి, పలు ఉపాధ్యాయ సంఘాలు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.



కపిలేశ్వరంలో ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలం లక్ష్మీపురం పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు వెంకట్రాం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ధాన్యం కొలుగోలులో రైతులు మేలు జరిగేలా ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్నారని, రైస్ మిల్లులను ఎంచుకునే నిర్ణయం రైతులకు ఇచ్చిందన్నారు గత ఏడాది విక్రయించిన రెండు రోజుల్లో ధాన్యం సొమ్ములు రైతులకు జమ చేసిన విషయం గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సొసైటీ చైర్ పర్సన్ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్ (లంక బాబు) అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ డైరెక్టర్లు తోట రాజేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షుడు గొరిపర్తి సుబ్బారావు,ఎంపీటీసీ నూకల వెంకటేశ్వరరావు కొత్తపాలెం సొసైటీ చైర్ పర్సన్ పి. రత్నగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఉయ్యూరు రెవెన్యూ డివిజనల్ అధికారి షారోన్ అన్నారు. కపిలేశ్వరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ లంకపల్లి, తాడంకి, కృష్ణాపురం అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతు సేవ కేంద్రాల ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

కేన్సర్ బాధితురాలికి సాయం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని యర్రారెడ్డిపాలెం గ్రామానికి చెందిన తుంగల సుబ్బారావు భార్య యానాదమ్మకు బోన్ కేన్సర్ కావడంతో గ్రామానికి ముళ్లపూడి బసవయ్య, బొప్పన వేణు రూ.10 వేలు ఆర్థిక సాయం మంగళవారం అందించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ సుబ్బారావుకు వచ్చే వృద్ధాప్య పెన్షన్ పైనే కుటుంబ జీవనాధారం సాగుతుందని, దాతలు సహకరించాలని కోరారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-మోపిదేవి

మండలంలోని అన్నప్పరెడ్డి వెంకటస్వామి లేవుట్‌లో రచ్చబండ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు, వైసిపి మండల అధ్యక్షులు, సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఏ కైలేకు నోటీసు

ప్రజాశక్తి-పామర్రు: ఈ నెల 15వ తేదీ శనివారం పమిడిముక్కల పోలీస్‌స్టేషన్‌లో హాజరుకావాలని పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్‌కు పోలీసులు మంగళవారం నోటీసు అందజేశారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను చూసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన పర్యటన సందర్భంగా విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై పమిడిముక్కల మండలం పరిధిలోని గోపవానిపాలెం అడ్డరోడ్డు వద్ద పోలీసు విధులకు కైలే అనిల్‌కుమార్ ఆటంకం కలిగించారనే నేపథ్యంలో పోలీసులు నోటీసులు ఇచ్చారు.

పొడి చెత్తకు కిరాణా వస్తువులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పొడి చెత్తకు కిరాణా వస్తువులను పొందవచ్చని విన్నకోట గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు అన్నారు. ఈ పథకానికి సంబంధించిన స్వచ్ఛ రథం బుధవారం మండలంలోని విన్నకోట గ్రామంలో తిరుగుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజలందరూ తమ ఇళ్లలోని ప్లాస్టిక్, ఓల్డ్ బుక్స్, స్టీల్, కార్డ్ బోర్డు, అల్యూమినియం, ఐరన్, పేపర్ వంటి పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందజేయాలన్నారు. పొడి చెత్తకు బదులుగా పప్పు, ఉప్పు, కారం, సబ్బు వంటి కిరాణా వస్తువులు పొందవచ్చని చెప్పారు.

దాడి కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-కంకిపాడు: బైక్ అడ్డుగా ఉందని ఫైబర్ రాడ్‌తో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కంకిపాడుకు చెందిన కొండేటి రవిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారని అదనపు ఎస్ఐ తాతాచార్యులు తెలిపారు.

వరి కోతలపై సమాచారం ఇవ్వండి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తలెత్తకుండా రైతులు తమ వరి పంటలను కోసే సమాచారాన్ని ముందుగా వ్యవసాయ శాఖ అందించాలని మండల తాసిల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో సోమవారం పెదఓగిరాల కలవపాముల గ్రామాల్లో దాన్యం కొనుగోలు చేపట్టామని, 300 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. కొనుగోలు కేంద్రంలోనూ అవసరమైన సిబ్బందిని పరికరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు కోసిన పంటను ఆరబెట్టిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తరలిస్తే మంచి రేటు పలుకుతుందని తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలోని ప్రాచీన శ్రీ ఏకరాత్రి ప్రసన్న మల్లికార్జునస్వామి దేవాలయం వర్షాకాలంలో నీటితో నిండిపోతూ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న కారణంగా పునర్నిర్మాణం కోసం ఇంజనీరింగ్ అధికారులు ఇప్పటికే రూ.3.70 కోట్లు అంచనా వ్యయంతో ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), పాపవినాశనం టీడీపీ నేత కుంపటి చిట్టిబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దాసం రామకృష్ణ తదితరులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ని కలిసి ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇంజనీరింగ్ అధికారుల అంచనా పూర్తయిన నేపధ్యంలో, దేవాదాయ శాఖ కమిషనర్‌తో చర్చించి, నిర్మాణానికి సంబంధించిన మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ఎంఎల్ఏ బోడే పర్యటన

ప్రజాశక్తి-కంకిపాడు: పునాదిపాడులో నిరుపయోగంగా ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సామాజిక భవనంగా మార్చాలన్న విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పునాదిపాడు గ్రామానికి వెళ్లి బాలికల వసతి గహాన్ని పరిశీలించారు. మూడేళ్లలో సామాజిక భవనం నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): విద్యుత్ చౌర్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుణదల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హరిబాబు హెచ్చరించారు. గన్నవరం సెక్షన్ పరిధిలో విద్యుత్ చౌర్యాన్ని అరికట్టేందుకు మంగళవారం గన్నవరంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో హరిబాబు మాట్లాడారు. డివిజన్ పరిధిలోని 39 బృందాల ద్వారా 3,062 సర్వీసులను పరిశీలించామని, 81 అదనపు లోడ్ కేసులు నమోదు చేసి రూ.4.40 లక్షలు జరిమానా విధించామని చెప్పారు. ఈ డ్రైవ్‌లో విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.నాగేశ్వరరావు, గుణదల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇ.రామమూర్తి పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి: సిఆర్ వికాస కేంద్రంలో మంగళవారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ గన్నవరం వైద్యులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ దివ్య రోగులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశారు. ముగ్గురికి ఐఓఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. ట్రస్ట్ ప్రతినిధులు అడ్డాడ ప్రసాద్‌బాబు శిబిరాన్ని పర్యవేక్షించారు. వికాస కేంద్రంలో ప్రతినెల రెండవ మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

12న ప్రదర్శనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి: ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరగనున్న దళితుల ఆత్మ గౌరవం నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జలదంకి నరసింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం రామానగరంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి కేసు నమోదు చేయాలని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 17న దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గం నుండి దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు కొక్కిలిగడ్డ నవీన్, కొడాలి ఏరియా, కొక్కిలిగడ్డ అనిల్, కొల్లూరి కుట్టి, రవీంద్ర, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గుడివాడ: జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.సమరం డిమాండ్ చేశారు. మంగళవారం గుడివాడ సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడివాడ రూరల్ మండలం మోటూరు అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తరగతి గదుల్లో పాఠ్యాంశాలు వింటున్న విద్యార్థినిపై స్లాబ్ పెచ్చులు ఊడి విద్యార్థిని తల మీద పడటంతో ఆ విద్యార్థిని తలకి తీవ్ర గాయం అయ్యిందని ఆ విద్యార్థినితో పాటు మరో విద్యార్థినికి కాలుమీద పెచ్చులు పడి కాలు మీద కూడా గాయం అవ్వడం జరిగిందన్నారు. చిన్న పెచ్చు కాబట్టి ప్రాణాపాయస్థితి నుండి బయటపడిందన్నారు. అదే పెద్ద మొత్తంలో పెచ్చులు విద్యార్థినిపై పడి వుంటే విద్యార్థిని తీవ్ర గాయాలయ్యి హాస్పిటల్ పాలు అయ్యుండేదన్నారు. ఇలాంటి అనేక సంఘటనలు గురుకుల పాఠశాలలో మనం చూస్తున్నామని, ఈ మధ్యకాలంలో గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులందరికీ పచ్చ కామెర్లు, డెంగ్యూ లాంటి తీవ్రమైన వ్యాధులు సోకటం వల్ల అరకు, ఆముదాలవలస ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో 9 మంది



విద్యార్థులు మతి చెందడం జరిగిందన్నారు. మన జిల్లాలో మోపిదేవి మండలంలో ఉన్న గురుకుల పాఠశాలలో విద్యార్థికి జ్వరం సోకి మతి చెందడం జరిగిందన్నారు. జిల్లాలో అనేక సంఘటనలు గురుకుల పాఠశాలలో నెలకొన్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలస్థానే కొత్తవి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ గుడివాడ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మెగా పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ రురల్ మండలం శేరిగొల్వేపల్లి గ్రామంలో పశుసంవర్థక శాఖ, జిల్లా పశుగణాభివధి సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎదకురాని పశువులు, చూలు కట్టని పశువులు, గర్భకోశ వ్యాధి వున్న పశువులు, సాధారణ



చికిత్సలు, మందా గూడి తదితర శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో 48 గర్భకోశ వ్యాధి, 16 సాధారణ చికిత్సలు, రెండు శస్త్ర చికిత్సలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ ఎన్.బసవపున్నయ్య, ఎంపిటిసి సభ్యులు వీరాంజనేయులు, గ్రామ పెద్దలు శివాజీ, గ్రామస్తుల తరుపున పాల్గున్నారు. పశుసంవర్ధన శాఖ తరుపున ఉప సంచాలకులు డా.సి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు డా.లక్ష్మినారాయణ, సహాయ సంచాలకులు డా.శ్రీనివాస్, గుడివాడ పోలీక్లినిక్ డా.వి. హనుమంతరావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కంకిపాడు: స్థానిక మార్కెట్ యార్డ్‌లో ప్రభుత్వం ప్రకటించిన ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధర పోస్టర్లను యార్డు చైర్మన్ అన్నే ధన రామకోటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, దళారులకు అవకాశం లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యంను సేకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలి

పౌర సంక్షేమ సంఘం, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-విజయవాడ : సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా వీధికుక్కల తొలగింపుకు చర్యలను చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ విజయవాడ నగర పాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి.సాంబిరెడ్డి, అవనిగడ్డ పున్నారావు, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం.వి.ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాలలు, ఆసుపత్రులు, బస్ స్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, వివిధ బహిరంగ ప్రదేశాల నుండి వీధి కుక్కలను తొలగించి వాటిని షెల్టర్లకు తరలించాలని, అవి మళ్లీ బయటకు రాకుండా, వాటిపై వేరే జంతువులు దాడి చేయకుండా చుట్టూ కంచెలు నిర్మించాలని ఈనెల 7న సుప్రీంకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. 8 వారాల్లో తొలగించి స్టేటస్ రిపోర్టు సమర్పించాలని ఆదేశించిందని పేర్కొంన్నారు. దేశంలో ప్రతి ఏటా వేల సంఖ్యలో కుక్కలు కరవటంతో అనేక మంది చనిపోతున్నారని, విజయవాడలో కూడా కుక్కకాటుతో చనిపోతున్న ఘటనలు ఉన్నాయని పేర్కొంది. పోతున్నారు. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును నగర పాలక సంస్థ అధికారులు అమలు చేయాలని, షెల్టర్లు ఏర్పాటు చేసి వీధి కుక్కలను అక్కడికి తరలించాలని కోరారు.

బాలబాలికలకు పరీక్షలు

ప్రజాశక్తి-చల్లపల్లి: ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు ప్రభుత్వం ఉపకరణాలు అందిస్తున్నట్టు జిల్లా సహిత విద్య సమన్వయకర్త కల్లేపల్లి ఏడుకొండలు తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బాలబాలికలకు ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఏడుకొండలు మాట్లాడుతూ శిబిరంలో పిల్లలను పరీక్షించి అవసరమైన ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు. అలింకో నుండి వచ్చిన డాక్టర్ రుక్మిణి పిల్లలను పరీక్షించి వారికి అవసరమైన వివిధ రకాల పరికరాలను గుర్తించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు సుజాత, పి. వెంకటేశ్వరావు, శివశంకర్, మోమిన్, రమణ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- సిఐటియు సెంట్రల్ సిటీ మహాసభలో ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ : పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఉద్యోగ, కార్మికులకు ఏ చిన్న సమస్య తలెత్తినా వారికి అండగా నిలిచి ఉద్యమించాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిఐటియు విజయవాడ సెంట్రల్ సిటీ 18వ మహాసభ ఎంబివికెలో మంగళవారం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా యూనియన్ జెండాను సిఐటియు నగర అధ్యక్షుడు కే.దుర్గారావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్థూపానికి మహాసభకు హాజరైన ప్రతినిధులు పుష్పాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పని చేసి మృతి చెందిన మన్నెం డేవిడ్, ఆర్ కోటేశ్వరరావు, ఇతర నేతలకు సిఐటియు నాయకులు టి.ప్రవీణ్ సంతాపం తీర్మానం ప్రవేశపెట్టగా, ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. సభ ప్రారంభానికి ముందు మన్నెం డేవిడ్, ఆర్ కోటేశ్వరరావు చిత్రపటాలకు సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్, నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్.సి.హెచ్ శ్రీనివాస్, దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోన్న మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ పాలసీని తక్షణమే వెనుక్కి తీసుకోవాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సంక్షేమ బోర్డును అమలు చేయాలని కోరారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన అసంఘటిత రంగ కార్మికుల, స్కీమ్ వర్కర్ల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీరి సమస్యలను పరిష్కరించడంలో సిఐటియు అనేక పోరాటాలు నిర్వహిస్తుందని, వీటిని రానున్న కాలంలో ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని గంటల పెంచడాన్ని సిఐటియు వ్యతిరేకిస్తుందని అన్నారు. హకర్స్, బిల్డింగ్, రంగ కార్మికులు, షాప్ ఎంప్లాయిస్, మున్సిపల్ కార్మికులు, ముఠా కార్మికులు, ఆటో, కాంట్రాక్ట్ కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జనవరిలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభల్లో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రానున్న రోజుల్లో కార్మికుల తరుపున సిఐటియు ఎలా పోరాడాలో దిశా నిర్దేశం చేశారు. అనంతరం భవిష్యత్తు కర్తవ్యాలను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ మహాసభలో ఎం.సీతారాములు వై.సుబ్బారావు, ఎం.బాబురావు, టి.తిరుపతమ్మ, టి.ప్రవీణ, టి.గజలక్ష్మి, బి.గోవిందు, ఎం.వి.రమణ, ఎం.హనుమంతు, సి.హెచ్.మురళి చౌదరి, ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, వేదికపై దోనేపూడికాశీనాథ్



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కె.దుర్గారావు

సిద్ధార్థలో సౌత్ జోన్ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సిద్ధార్థ అకాడమీ స్వర్ణోత్సవ సంభరంలో భాగంగా మొఘల్రాజపురంలోని వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న స్పోర్ట్ ఎ థాన్ కార్యక్రమం మంగళవారం పాఠశాల మైదానంలో వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ దొమ్మరాజు నరేంద్ర వర్మ విచ్చేశారు. గౌరవ అతిథులుగా సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ పాలడుగు లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ చనుమోలు కృష్ణారావు, గవర్నింగ్ బాడీ మెంబర్ శ్రీహరిరావు, కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ కన్వీనర్ శశికళ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, సహకార భావం పెంపొందడానికి దోహదం చేస్తాయన్నారు. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలలోని వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు మార్చ్ పాస్ట్ చేయగా జిమ్నాస్టిక్స్ విద్యార్థులు చేసిన ఏరోబిక్స్ ప్రదర్శన అందరిని అలరించింది. ముఖ్య అతిథి పాఠశాల పతాకాన్ని ఎగురవేసి స్పోర్ట్ ఎ థాన్ ప్రారంభించారు. పోటీలలో 29 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా 100, 200, 400, 800 మీటర్ల పరుగు పందెం, జావెలిన్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్ వంటి అంశాలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా టీడీపీ స్పోర్ట్స్ పర్సన్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు.



రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు నదియా ఎంపిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: బాడ్మింటన్ 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా) బ్యాడ్మింటన్ (షటిల్) సెలెక్షన్స్ మిర్యాలగూడలోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియం ఎన్ఎస్పీ క్యాంప్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలలో జగ్గయ్యపేటకు చెందిన టి నదియా జూనియర్ అండర్ 14 సింగిల్స్ కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్‌ను బ్యాడ్మింటన్‌కు ఎంపికైన నదియా, ఎస్ఎపి కోచ్ కే గోపి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే రాజగోపాల్ అభినందించారు.



గోద్రేజ్ అగ్రోవెట్ రెండో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్ (గావ్ల) సెప్టెంబర్ 30వ తేదీతో ముగిసిన రెండో త్రైమాసికం, అర్ధవార్షిక ఫలితాలను ప్రకటించిందని సంస్థ ప్రతినిధి జె.వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ అన్ని ప్రధాన విభాగాల్లో వాల్యూమ్ ఆధారిత ఆదాయ వృద్ధిని నమోదు చేసుకోగా, మార్జిన్లు కూడా గణనీయంగా మెరుగయ్యాయని తెలిపారు. యానిమల్ ఫీడ్ విభాగం రికార్డు స్థాయిలో వాల్యూమ్ సాధించి, కాటిల్ ఫీడ్లో 18 శాతం వృద్ధి సాధించిందన్నారు. కూరగాయల నూనె విభాగం అత్యధిక ఆయిల్ ఎక్స్ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్) సాధించి, లాభదాయకతను పెంచిందని తెలిపారు. వరదల ప్రభావంతో పంట సంరక్షణ వ్యాపారం 30 శాతం తగ్గినా, ఆస్టెక్ లైఫ్ సైన్సెస్ విభాగం 15 శాతం వృద్ధితో నష్టాలను తగ్గించిందన్నారు. డైరీ విభాగంలో విలువ ఆధారిత ఉత్పత్తులు (వ్యాప్) 10 శాతం వృద్ధి చూపగా, వాటి వాటా మొత్తం అమ్మకాలలో 36 శాతంకు పెరిగిందని తెలిపారు.

మాదకద్రవ్యాలపై పోరు ఉధృతం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల బారిన పడకుండా యువతను చైతన్య పరచాలని, దీని కోసం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని ఏవీఎస్ రెడ్డి సమావేశ మందిరంలో ఎన్ కార్డ్ అండ్ నషా ముక్త్ భారత్ అభియాన్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడారు. జిల్లాలో 217 డ్రగ్ హాట్ స్పాట్లను గుర్తించినట్లు చెప్పారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. గడచిన మూడు నెలల్లో ఎన్టీఆర్ జిల్లా ఈగల్ బృందం రైళ్లలో ఏడు సోదాలు (రైడ్లు) బస్సులు, బైకులు,గోడౌన్ల లో 10 సోదాలు నిర్వహించి డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు. దాదాపు 200 మంది డ్రగ్స్ బాధితులను గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్న పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రతినెలా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక అవగాహన ర్యాలీని నిర్వహించాలని ఆదేశించారు. ఎన్జీవోలు విద్యా సంస్థలపై దష్టి సారించి యువతను చైతన్య పరచి, డ్రగ్స్ వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలను వారికి తెలియజేయాలని సూచించారు. సామాజిక బాధ్యతగా మాదకద్రవ్యాల నిరోధానికి తమ వంతు కృషి చేస్తామని కమిటీ సభ్యుల చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, ఈగల్ సీఐ ఎం.రవీంద్ర, ఎస్సై ఎం.వీరాంజనేయులు, ఎస్ ఆర్ ఆర్ అండ్ సివిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు.



గంబుషియా చేపలతో దోమల నిర్మూలన

ప్రజాశక్తి-విజయవాడ

గంబుషియా చేపల ద్వారా దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టారు విజయవాడ నగరపాలక సంస్థ వి. కామేశ్వరరావు. మంగళవారం ఉదయం కొత్త రాజరాజేశ్వరి పేటలో నివాస ప్రదేశాలలో మధ్య పేరుకుపోయిన నీటి నిల్వలలో గంబుషియా చేపలను విడుదల చేశారు.ఈ సందర్భంగా బయాలజిస్ట్ కామేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో దోమల నిర్మూలనకు యాంటీ లార్వా ఆపరేషన్లు చేపడుతున్నారని, దోమలు పెరగకుండా ఉండేందుకు ఎంఎల్ ఆయిల్ ను కాలువల్లో స్ప్రే చేస్తున్నారని, ప్రతిరోజు ఫాగింగ్ చేపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మలేరియా శానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేత

చీఫ్ సిటీ ప్లానర్ రత్నకుమార్

ప్రజాశక్తి-విజయవాడ : నిబంధనలకు విరుద్ధంతా భవన నిర్మాణాలు చేపట్టినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నిర్మాణాలను కూల్చివేయడం జరుగుతుందని నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్న కుమార్ హెచ్చరించారు. మంగళవారం చీఫ్ సిటీ ప్లానర్ ఆదేశాల మేరకు గురునానక్ కాలనీ, రామలింగేశ్వర నగర్, హిందూ హైస్కూల్ ప్రక్కన, కొత్తపేట, కేటి రోడ్ లో ఉన్న అనధికార కట్టడాలను టౌన్‌ప్లానింగ్ సిబ్బంది గుర్తించి వాటిని తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ..చట్టవిరుద్ధమైన నిర్మాణాలు చేపట్టినట్లయితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందస్తుగా నిబంధనలకు లోబడి అనుమతి తీసుకోవాలని కోరారు. నిబంధనలు పాటించని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. నగరంలో అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమం కొనసాగిస్తున్నామని అన్నారు.

జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం

- **కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే బొండా ఉమా**

ప్రజాశక్తి-విజయవాడ : స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ దిశగా చేస్తున్న ప్రయాణంలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషిచేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.మంగళవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో వాంబే కాలనీ ప్రాంతంలో రూ. 13.78 కోట్లతో ఏర్పాటుకానున్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సుకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు.. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు రూ. 42 కోట్లతో విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజకవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో పాటు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తికి అనుగుణంగా వీటిని త్వరితగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ... స్వయం సహాయక సంఘాల మహిళలు రెడీమేడ్ గార్మెంట్స్ తయారీ వంటి పారిశ్రామిక యూనిట్లు ఈ ఫ్యాక్టరీ కాంప్లెక్సులో ఏర్పాటు చేసుకోవచ్చుని.. ఇక్కడ ఎంఎస్ఎంఈ యూనిట్లతో పాటు అంతర్గత సీసీ రహదారులు, పటిష్ట డ్రెయినేజీ, నీటి సరఫరా వ్యవస్థ, పార్కింగ్ ప్రాంతం ఇలా వివిధ వసతులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.